

దేవరకొండలో పౌష్టికాహారం అందిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బాలూనాయక్

# గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బాలూనాయక్



నీలగిరి : ర్యాలీలో పాల్గొన్న జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ పార్వతి

చందంపేట (దేవరకొండ), ఏప్రిల్ 11 : మహిళలు, గర్భిణులు, బాలింతలు రక్తహీనత నివారణకు సరైన పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. దేవరకొండ పట్టణంలోని విష్ణు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పోషకాహార లోపం, రక్తహీనత, బరువు పెరిగేలా పోషణ అభియాన్ పథకం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్‌రావు, ఆర్డీఓ రమణారెడ్డి, డాక్టర్ విజయ్, పీఓ డీటీటీ కృష్ణకుమారి, సీఆర్‌డీ శ్రీదేవి, ఎండీఆర్ షాలిని, సీడీఆర్ శైలి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవిప్రకాశ్, భవానిసాగర్, డీపీఓ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

నీలగిరి : నల్లగొండలోని బీట్‌మార్కెట్‌లో, రవీంద్రనగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషన్ అభియాన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ పార్వతి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పోలోజు సావిత్రమ్మ, అలుగుబెల్లి రజిత, ఆశ వర్కర్లు ధనలక్ష్మి, మమత ఉన్నారు.

త్రిపురారం / మిర్యాలగూడ టౌన్ : త్రిపురారం మండలంలోని కంపసాగర్ గ్రామంలో గల అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి హాజరయ్యారు. అంగన్‌వాడి టీచర్లు కరుణ, విజిత, ధనమ్మ ఉన్నారు. ఐసీడీఎస్ పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడ 2 అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణులకు సిరిధాన్యాల మీద అవగాహన కల్పించారు.

మిర్యాలగూడ రూరల్/ అడవిదేవులపల్లి : మిర్యాలగూడ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో పోషక పక్షం ఉత్సవాల్లో సీడీపీఓ మమత హాజరై గర్భిణులు, బాలింతలు, గృహిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు రాధిక, కవిత, ప్రమీల, హైమావతి, పద్మ, అనూష, నాగమ్మ, పూలమ్మ పాల్గొన్నారు. అడవిదేవులపల్లి మండలంలోని గోన్యాతండా గ్రామంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.

## సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం : ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, ఏప్రిల్ 11 : సన్న బియ్యం సరఫరా నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల పరిధిలోని కొండకిందిగూడెం గ్రామంలో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి.సాయిరెడ్డి, నాయకులు గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్ పాల్గొన్నారు.



కొండకిందిగూడెంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

## కార్తికేయకు సబ్ కలెక్టర్ అభినందన

మిర్యాలగూడ, ఏప్రిల్ 11 : చిన్న వయస్సులోనే చదరంగంలో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించిన పట్టణానికి చెందిన గుండా కార్తికేయను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ శుక్రవారం అభినందించారు. పట్టణంలోని డైమండ్ చెస్ అకాడమీ కార్యాలయంలో కార్తికేయకు సర్టిఫికెట్‌ను అందించారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీను, తల్లిదండ్రులు మహేశ్, చంద్రకళను కూడా అభినందించారు. కార్యక్రమంలో దామరచర్ల తాసీల్దార్ జవహర్‌లాల్, మాశెట్టి శ్రీనివాస్, గీత పాల్గొన్నారు.



కార్తికేయకు సర్టిఫికెట్‌ను అందిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్

## వివాదాస్పద స్థలంలో విగ్రహ నిర్మాణం నిలిపి వేయాలి : తాసీల్దార్

మఠ్రిగూడ, ఏప్రిల్ 11 : మండలంలోని మేటిచందాపురంలో వివాదానికి కారణమవుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని నిలిపివేయాలని తాసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డితో కలిసి శుక్రవారం ఆయన నిర్మాణ పనులను నిలిపి వేయించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మి ప్రసన్నరవి వివాదాస్పద స్థలంలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణం చేపడుతుండటంతో కలెక్టర్ కార్యాలయం నుంచి ఆమెకు నోటీసులు జారీ అయ్యాయి. ఆదేశాలను బేఖాతరు చేసి పనులను కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఎంపీఓ రవికుమార్ ఉన్నారు.



మేటిచందాపురంలో విచారణ జరుపుతున్న తాసీల్దార్ శ్రీనివాసులు, కృష్ణారెడ్డి

## బీమా చెక్కు అందజేత

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 11 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారికి పీఎంజేబీవై పథకం ద్వారా మం జూరైన 2 లక్షల చెక్కును అంగడిపేట గ్రామీణ బ్యాంకు మేనేజర్ షేక్ షమీమ్ భాష శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన బొదాసు అలివేలు అంగడిపేట గ్రామీణ బ్యాంకులో ఏడాదికి రూ.436 ఇన్సూరెన్సు కలిగి ఉంది. ఇటీవల అనారోగ్యంతో అమె మృతి చెందడంతో అమె భర్తకు చెక్కును అందించారు.

### బడిబాట

శాలిగౌరారం, ఏప్రిల్ 11 : మండల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కోట మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి విద్యార్థులనుప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

### ఉపాధిహామీ కూలీలకు రూ.600 వేతనం చెల్లించాలి : మారయ్య

కేతేపల్లి, ఏప్రిల్ 11 : ఉపాధి హామీ కూలీల దినసరి వేతనాన్ని రూ.600లకు పెంచాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి పనులు పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి, దినసరి కూలీ రేటు పెంచాలని కోరారు. సీహెచ్.నాగయ్య, జె.యాదయ్య, జె.పిచ్చయ్య, మల్లయ్య, పాల్గొన్నారు.

### వంట గ్యాస్ ధరలు తగ్గించాలి : సీఐటీయూ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 11 : పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో మండల కేంద్రంలో శుక్రవారం కార్మికులు, మహిళలు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న కార్మికులపై గ్యాస్ ధరలు పెంచి అదనపు భారం మోపారని విమర్శించారు.

### నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

త్రిపురారం, ఏప్రిల్ 11 : ఎర్రబెల్లి 132కేవీ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 33 కేవీ కామారెడ్డి గూడెం ఫీడర్‌లైన్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో శనివారం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు ఉదయం 8 నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏఈ ఎ.బాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



నల్లగొండ : గడియారం సెంటర్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



నకిరేకల్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



నల్లగొండలో 5కే రన్ ప్రారంభిస్తున్న ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 11 : పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పట్టణాంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో గల పూలే విగ్రహానికి ఆయన నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీర పంకజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బక్క పిచ్చయ్య, లోడంగి గోవర్ధన్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, తుమ్మల లింగస్వామి, దేప వెంకట్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, కాకూరి వీరాచారి, విమలమ్మ, అవినాశ్, సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే విశేష కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, నాయకులు సోమ యాదగిరి, పెండెం సదానందం, సామశ్రీనివాస్‌రెడ్డి, గొర్లవీరయ్య, రాచకొండ వెంకన్న, గుర్రం గణేశ్, రాచకొండ శ్రవణ్, గుండగోని జంగయ్య, చెట్టుపల్లి జానయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో నివాళులర్పించారు.

### ఎంజీయూ ఆధ్వర్యంలో 5కే రన్


రామగిరి : పూలే జయంతి సందర్భంగా ఎంజీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ నుంచి మఠ్రిగూడ బైపాస్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన 5కే రన్‌ను శుక్రవారం వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వర్సిటీ సోషల్ సైన్స్ డీన్, ఉత్సవాల చైర్మన్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి, స్పోర్ట్స్‌బోర్డు కోఆర్డినేటర్ హరీశ్‌కుమార్, ఐక్యూ ఏసీ డైరెక్టర్ మిర్యాల రమేష్, హస్టల్స్ డైరెక్టర్ దోమల రమేశ్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టంగూర్/నిడమనూరు / త్రిపురారం : కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, అధికారులు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీఓ చింతమల్ల చలపతి, గోవింద్, లక్ష్మణ్, శేఖర్ ఉన్నారు. నిడమనూరు మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి తాసీల్దార్ కృష్ణయ్యతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం నివాళులర్పించారు. త్రిపురారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ దయాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, కోడిరెక్క రాజేందర్‌కుమార్, మహేశ్, ఉన్నారు.

నార్కట్‌పల్లి /చండూరు : నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, పెద్దులు, దండు రవి, కొప్పు శ్రవణ్ పాల్గొన్నారు. చండూరు మండలంలో ఎంపీడీఓ బండారు యాదగిరి పూలే చిత్ర పటానికి నివాళులర్పించారు. సూపరింటెంట్ నర్సింహ, సిబ్బంది ఉన్నారు.

దామరచర్ల : మండలంలోని జడ్పీహెచ్ఎస్‌లో పూలే చిత్రపటానికి బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగడి జీడయ్య నివాళులర్పించారు. ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఎంఈఓ బాలాజీనాయక్, ఏపీఎం దిలీప్‌కుమార్, హెచ్ఎం వెంకటరెడ్డి, సందాల శంబయ్య, ఖదీర్ ఉన్నారు.

చందంపేట(దేవరకొండ) : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే దేవరకొండలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, అంకం చంద్రమౌళి, కె.కృష్ణాచారి, వరికుప్పల శ్రీను పాల్గొన్నారు.



చండూరు : సరోజనమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

## చంద్రశేఖర్‌కు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల పరామర్శ

చండూరు, ఏప్రిల్ 11 : బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ తల్లి సరోజనమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం చంద్రశేఖర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, చండూరు సీఐ ఆదిరెడ్డి, చండూరు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొత్తపాటి సతీశ్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నేపర్తి శేఖర్, నాయకులు బొడ్డు సతీశ్, రావిరాల నగేశ్, తేలుకుంట్ల జానయ్య, ఇరిగి రామకష్ణ పాల్గొన్నారు.

### శ్రీనాథ్‌కు మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

నల్లగొండ రూరల్ : మండలంలోని గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పంతంగి శ్రీనాథ్ తండ్రి చంద్రయ్య శుక్రవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి శ్రీనాథ్‌ను ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి, బొజ్జ వెంకన్న, బోనగిరి దేవేందర్, అయితగోని యాదయ్య, మామిడి సైదులు, యుగంధర్ రెడ్డి, కోట్ల జయపాల్‌రెడ్డి, వెంకటగిరి, చంద్రయ్య, శీను, లింగయ్య పాల్గొన్నారు.



ఎన్‌సీసీ కమాండెంట్‌కు స్వాగతం పలుకుతున్న ఎంజీయూ రిజిస్ట్రార్, ఎన్‌సీసీ క్యాడెట్స్

## ఎంజీయూలో ఎన్‌సీసీ కమాండెంట్ సందర్శన

రామగిరి, ఏప్రిల్ 11 : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్‌సీసీ విభాగాన్ని శుక్రవారం ఎన్‌సీసీ బెటాలియన్ గ్రూప్ కమాండెంట్ కల్నల్ ఎం.స్వాతికుమార్ సందర్శించారు. ఆయనకు ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎన్‌సీసీ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కల్నల్ వెంకటేశ్వర్లు, కల్నల్ లక్ష్మారెడ్డి, ఎంజీయూ ఎన్‌సీసీ ఆఫీసర్ మచ్చేందర్ పాల్గొన్నారు.

## మద్దతు ధర చట్టం చేయాలి : వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఏప్రిల్ 11 : పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేశ్, మండల కార్యదర్శి రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రెమిడాల పరుశురాములు, ఊర్మిళ, పిలుట్ల సైదులు, తిరుపతి రామ్మూర్తి పాల్గొన్నారు.



మిర్యాలగూడలో రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న వీరేపల్లి వెంకటేశ్వర్లు

వేములపల్లి : మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాంరెడ్డి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, పాదూరి గోవర్ధని, కోడిరెక్క వెంకన్న పాల్గొన్నారు.

# ఆస్తి కోసం సవతి తల్లి చేతిలో యువతి హత్య

- హైదరాబాద్‌లో హతమార్చి శాలిగౌరారంలో పూడ్చివేత
- కేసు నమోదు.. మృతదేహాన్ని వెలికితీసి పంచనామా

శాలిగౌరారం, ఏప్రిల్ 11 : ఆస్తికోసం సవితి తల్లి గుట్టు చప్పుడు కాకుండా కుమార్తెను హత్య చేసి మండల పరిధిలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి పంచానామ నిర్వహించి బంధువులకు అప్పగించిన ఘటన వంగమర్తి గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని బోడుప్పల్‌కు చెందిన ఫణినాయక్‌కు కుమార్తె మహేశ్వరి(26), కుమారుడు ఉన్నారు. ఫణినాయక్ భార్యతో విడిపోగా కుమార్తె తండ్రి వద్ద, కుమారుడు తల్లి వద్ద ఉంటున్నారు. తరువాత ఫణినాయక్ రెండో వివాహం చేసుకోగా ఆమెకు ఒక కూతురు ఉంది. మహేశ్వరికి వివాహం చేసేందుకు నిర్ణయించగా కట్న కానుకల కింద బోడుప్పల్‌లో తనకున్న రెండు ఇండ్లలో ఒకటి ఇచ్చేందుకు ఫణినాయక్ నిర్ణయించాడు. అది జీర్ణించుకోలేని ఫణినాయక్ రెండో భార్య తనతో పరిచయం ఉన్న ఏఆర్ కానిస్టేబుల్‌తో కలిసి మహేశ్వరిని హత్య చేసేందుకు పథకం రచించింది.

ఈ నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 7న బోడుప్పల్‌లో ఉన్న మహేశ్వరిని ఊపిరాడకుండా హత్యచేసి గోనె సంచిలో మూట కట్టి అదే రోజు రాత్రి నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని వంగమర్తి గ్రామ సమీపంలో గల మూసీ ఏటిపై నిర్మించిన ఒకటో నంబర్ బ్రిడ్జి పిల్లర్ దగ్గర గోతి తీసి పూడ్చిపెట్టారు. ఈ విషయంపై మేడిపెల్లి పోలీస్‌స్టేషన్‌లో మృతురాలి బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. నిందితులు పట్టుబడి నేరం ఒప్పుకోవడంతో శుక్రవారం పోలీసులు నేరస్తులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### బీఆర్ఏఓయూలో ఉపన్యాస పోటీలు

రామగిరి, ఏప్రిల్ 11 : అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నల్లగొండలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్‌లో ఈనెల 12, 13న పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ అంతటి శ్రీనివాస్, ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 12న భారత రాజ్యాంగం– సామాజిక న్యాయం అనే అంశంపై విద్యార్థులు, అధ్యాపకులకు ఉపన్యాస పోటీ, 13న భారత రాజ్యాంగ ప్రవేశికను ఎలా అర్థం చేసుకున్నారు? అనే అంశంపై కేవలం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.1200, ద్వితీయ బహుమతి రూ.800 అందించనున్నట్లు చెప్పారు. పోటీలో పాల్గొనే వారు ఎన్జీ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

### కుటుంబ పోషణపై ఎంజీయూలో సదస్సు

రామగిరి,ఏప్రిల్ 11 : ఎంజీయూ సమావేశ మందిరంలో 'సామాజిక మార్పు స్త్రీ పాత్ర –కుటుంబ పోషణ' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన సదస్సులో తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాల లక్ష్మి హాజరై మాట్లాడారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు.

### ప్రభుత్వ బడికి రూ. 1లక్ష విరాళం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 11 : మండలంలోని కొండపాక గూడెం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన మాడుగుల నాగేశ్వర్‌రావు రూ.1లక్ష విరాళాన్ని శుక్రవారం హెచ్ఎంకు అందించారు. ఈ నగదును పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని ఆయన సూచించారు.

### శంభాజీ మహారాజ్‌కు నివాళి

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 11 : ఛత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చింతపల్లి సుభాష్‌గౌడ్, చొల్లేటి భాస్కరాచారి, శ్రీను పాల్గొన్నారు.

### సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి : అయిలయ్య

చిట్యాల, ఏప్రిల్ 11 : ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్సులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఉపాధిహామీ కూలీల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. కత్తుల లింగస్వామి, ఏర్పుల దామోదర్, ఆనగంటి అలివేలు, ఏర్పుల సైదమ్మ, మోర ఇందిర, మల్లీశ్వరి, బలే లావణ్య పాల్గొన్నారు.

### భిక్షానాయక్‌కు నివాళి

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 11 : రిక్షాకార్మిక నాయకుడు భిక్షానాయక్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రకాశ్‌నగర్ వద్ద గల ఆయనే స్థూపం వద్ద చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్ చంద్ర, కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, రవి నాయక్, దేసీరామ్, నాయక్, గోవర్ధన్ పాల్గొన్నారు.

### వడదెబ్బతో హమాలి మృతి

శాలిగౌరారం, ఏప్రిల్ 11 : శాలిగౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడేనికి చెందిన బట్ట సతీశ్(23)హమాలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం కూడా పని చేస్తుండగా ఎండకు వడదెబ్బకు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.



తిరుమలగిరి(సాగర్) : బోయగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 11 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బోయగూడెం, రాజవరం గ్రామాల్లో కొత్తపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు సత్యం, దేశ బాలూనాయక్, ఉడ్తూరి నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బివి.రమణరాజు, నెమలి సునీత, కృష్ణారెడ్డి, నెమలి శ్రీధర్‌రెడ్డి, బిచ్చానాయక్, కృష్ణప్రసాద్, లింగారెడ్డి, సత్యంరెడ్డి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి / పెద్దఅడిశర్లపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని బాబ్లతండా సమీపంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, డీసీఓ పత్యానాయక్ పాల్గొన్నారు. పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అంగడిపేట స్టేజీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బాలూనాయక్ ప్రారంభించారు. ఆర్డీఓ రమణారెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవరకొండరూరల్ : మండలంలోని మైనంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి అనంతరం సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేశారు.

శాలిగౌరారం : మండలంలోని ఆకారం గ్రామంలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, ఏపీఎం రాములు ఉన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలిగితే చర్యలు తప్పవు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 11 : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నెమ్మాని, తొండల్‌వాయి గ్రామాల్లోని ఐకేపీ కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అకాల వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా పట్టాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్లు చేయాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఐకేపీ ఏపీఎం శ్రీదేవి, సీసీ రమేశ్ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : నెమ్మానిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

### కొనుగోళ్లను పారదర్శకంగా చేపట్టాలి : తాసీల్దార్

నిడమనూరు : ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా చేపట్టాలని తాసీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిడమనూరు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఆయన వెంట మార్కెట్ కార్యదర్శి తోట చందర్‌రావు, గిర్ధావర్ దాడి రాజిరెడ్డి, పీఏసీఎస్ వేతన కార్యదర్శి బుచ్చాల జానయ్య గౌడ్, రైతులు వెంకట్‌రెడ్డి, మల్లేశం తదితరులున్నారు.

## వడ్ల వివరాల నమోదులో జాప్యం తగదు

- ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రఘునందన్



తనిఖీ చేస్తున్న డీటీ రఘునందన్

మాల్, ఏప్రిల్ 11 : రైస్ మిల్లర్లు వడ్ల వివరాల నమోదులో జాప్యం చేస్తే తగిన చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. చింతపల్లి మండలంలోని పలు రైస్ మిల్లులను శుక్రవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వడ్ల కొనుగోలు ప్రారంభమైన నేపథయలో మిల్లర్లు ప్రైవేటుగా వడ్లు కొన్నా, కనీస మద్దతు ధరతో ధాన్యం స్వీకరించినా ఎప్పటికప్పుడు ప్యాడీ పర్చేజ్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ కే.వెంకటేశ్ ఉన్నారు.

### సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలి : లక్ష్మీనారాయణ

నిడమనూరు, ఏప్రిల్ 11 : మే 20న కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సంఘం మండల కన్వీనర్ కొమాండ్ల గురువయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్మిక హక్కులపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, నాయకులు కందుకూరి కోటేశ్, ఆకారపు నరేశ్, నల్లబోతు సోమయ్య, మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరి శివ, అనూష, బొడ్డు లింగయ్య, లలిత తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ